సీతాదేవి శీలవతము

13406

595

శ్రీ సీతా మహాలక్ష్మైనమః

సీతాదేవీశతకము

ఇది

శ్రీసీతారామచంద్రకరుణాకటాక్షలబ్ధ

కవితామహత్వసంపన్నులగు

బ్రహ్మశ్రీ పోలవరపు సుబ్బయ్యామంత్రి

కవివరునిచే రచియింపంబడి

తత్పౌత్రుండగు

పోలవరపు రామచంద్రయ్యచే

ప్రకటింపంబడియె

తెనాలి

సీతావిలాస ముద్రాక్షర శాలయందు

బేలపూడి జోగిసూర్యప్రకాశరావుగారిచే

ముద్రింపంబడియె

1910

శ్రీ

శ్రీః సీతామహాలక్ష్మ్యైనమః

సీతాదేవి శతకము.

శ్రీరఘునాయక పద।సరసీరుహ యుగ్మము
లు మదిని సేవింపుచు ని।న్నారాధించెద బ్రోవ
వే।చేరితి నీమహిమసంము సీతాదేవి ॥౧॥రక్షింపు
ము రక్షింపుమ।రక్షకుడను దీనజనుల రక్షించుట
యే।అక్షీణ యశము ధర్మము।శిష్టాహిత లోక
మాత-సీతా॥౨॥ఇదె సమయము రక్షింపుము।ము
దమున మీపాద పద్మములు నా మదిలో।నపలక
నేనంజలిచే।సెదను క్రీగంటు జూడు-సీతా ॥3॥

ఇతరుల వేడక నీనే।గతియనుచును మొరలుబెట్ట
గానూగకయుం । కిలివింత నేమిసేయుదు।క్షితితన
యూ నీవెప్రాపు-సీతా ॥౪॥పాపాచారుడ సనియు
ను।తాపత్రయ వార్ధిమునిగి దరి గనడని యుఁ।
కోపము దోచిన విడువను।చేపట్టగ వలసె మీాకు
-సీతా ॥౫॥జగములు నీలో నుండియు।జగముల
లో నీవు యుండి సర్వము గనుచుఁ।సగుణమ గు
ణాత్వ మన శ్రుతి।శిగలను విహరింతు వమ్మ-సీతా
॥౬॥సరసిజభవ గౌరీశ్వర।పురుహూ తాద్యమర కో
టి బొగడగ లేరా।నరమాత్ర్యలకును దరమా।శిరి
సీమహి మెన్నుటకును-సీతా॥౭॥నీకనుదృష్టి యొ
కించుక।సోకిన జగదీశులగుట చోద్యంబగునే।లో
కా ధీశుండగు హరి।శ్రీకాంతుం డనగ బరగె
సీతా॥౮॥నాకంటె దీను డెవ్వడు నీకంటెను దై
వ మెవరు నిఖిల జగంబులన్।నీకరుణను బ్రతికెను

లు।పద్మకమల దళాయతాక్షి-సీతా॥౯॥నీమహిమ
దెలియ నేరక।తాపసుల భవాదులెల్ల దప ము
నరింపక।ప్రేమయు రంజిల వారలు।శ్రీమంతుల
జేయలేదె-సీతా॥౧౦॥శరణాగత జనరక్షణ।బిరుదు
వహించిన మహాత్ము బ్రియసతి వనిసీ।మరుగు
న జేరితి బ్రోవవె।చిరకాలము గడప కిపుడు-సీ
తా॥౧౧॥నీవే తల్లివి దాతవు।నీవే నాథైన మఖిల
నేతవు యనుచుక।భావమున నమ్మి గొల్చితి శ్రీ
వనితా లోకమాత-సీతా॥౧౨॥మొర యాలించు
ము దీనుడ।పరుల యాచింప నాదు భావంబున
మీ।చరణార విందములు సుస్థిరతరముగ నిలుప
నమ్మ-సీతా॥౧౩॥నీవాడ నంటి నన్ని పు।డేవిధము
న బ్రోచెదంటి నితరుల వేడక।బ్రోవగ నేర నటం
టివి।సేవించెద నంటిమిమ్ము-సీతా॥౧౪॥బంగారం
డెలు గజ్జలు।రంగగు మణిభూషణములు రంజిల్ల

గ నాముంగట విహరించెదు మీశృంగారము
జూతునమ్మ-సీతా ||౧౫|| రావే లోకాక్షిశ్వరి రావే
రామాంతరంగి రావే జననీ రావే మీపాదంబులు
సేవించెద గానివేగ సీతా ||౧౬|| పలుమారు మి
మ్ము వేడిన పలుకవు మీచిత్తమునందు పతితుల
బ్రోవగ దలచితివో మానితో దోసిలి మొగ్గితి
బ్రోవవమ్మ-సీతా ||౧౭|| నిను సేవించిన వారికి ఘ
నతర సామ్రాజ్య పదవి కలుగుట కనుదాముసు
జన్మంబున నేజేసిన పాప ఫలంబు గాక-సీతా
||౧౮|| నిను బాధించెడు రాక్షసవనితల బరిమా
ర్పబూను వాయుచు చోటగ కనలుచు మాన్పి
తి మిముగొల్చినవారల బ్రోచుట దురుదె-సీతా
||౧౯|| అజ రుద్రాదుల ముఖ్యులు నిజముగ నీమా
య దెలియ నేరక దమలో గజిబిజి లవుదురు గ
ద మనసిజ జనని త్రిలోక మాత-సీతా ||౨౦|| మీక
రుణ మీమహాత్మ్యము మీకాంతియు మీగుణం

బు మీానగ్రీశముగఁ । మీాకుదగిన విభుఁడనుచు
జేకొంటివి గా దెహరిని-సీతా ।౨౧॥ ధాత్రి సుత్రై
దనరిజా । గ్రత్రయ ములు బొగడ జనక కన్య నగుచు
సార్వత్రి కులు దెలుపుట నీచిత్రను నుతియింప
దరమె. సీతా ।౨౨। నీ నాముపరి యించిన । మానవు
ల కసాధ్య మెద్ది మహ దైశ్వర్య । స్థానముల బొం
దిమోక్ష । శ్రీని వరింప నోపు-సీతా ॥౨౩। సుంద
ర మూర్తులలోన ముకుందుడు తగ మేటి మిన్ను
గోరి వరింపఁ । సౌందర్య మతిశయము బుగ । జెందిన
సతివీవె యనుచు-సీతా ।౨౪॥ దేవా సుర లందరు
పా । రావారము దరువ బుట్టి రాజస మొప్పఁ ।
యాన్నైకుంతు వరించిన । శ్రీ వనితామణివి నీవె-సీ
తా ॥౨౫॥ వేలుపుల రమణులందరు । నీలీలలు జూచి
భువన నేతవటంచుఁ । చాలా భక్తిని గొలిచిరి శ్రీ
ల లనారత్నమనుచు-సీతా ॥౨౬॥ అతిపాప కర్మ

డైననుసతతము నీనామభజన సన్మతిసేయక। గత కల్మషుడై పాదా। శ్రీతుడై సద్గతిని బొందు సీతా॥౨౬॥కొందరు శిరిగల్గుటకుం।గొందరు పరవి భవమునకు గొల్తురు మిముని।వందరి యందున స మమతి।జెంది కటాక్షింపవమ్మ-సీతా॥౨౭॥ దండి గ బ్రహ్మాండంబులు।నండంబులు గానొనర్చ న టు యిటుసేయక।వెండియు నిలుప వినోదపు। చెండుల క్రియ నుండు మీకు-సీతా॥౨౮॥పదునా లుగు భువనంబులు।పదిలంబుగ నిలుప నణప పా లింపగనీ।హృదయేశుడు నీవునుజే।సెదరీ చిత్రంబు లెల్ల-సీతా॥౩౦॥బడిబడి వేడుచు నుంటిని।బడలి క యోచిత్తమందు భయ మందెదునా।యెడనె న్ని తప్పులుండిన।చిడిముడి పడవలదు సుమ్మి-సీ తా॥౩౧॥రాముని చారిత్రంబులు।రామాయణకా వ్యమహిమ రాక్షస హరణం।బామారుతి సత్వము

యో।శ్రీమానిని వీక్ష్యతంబు-సీతా॥3౨ మరితా
త్ముడగు దశాస్యుని।బరిమార్పగ జగము లెల్ల బా
లింపవధూ।వరులాత్మ దలచి ధరపై।శిరి వెలయగ
బుట్టవలసె-సీతా॥33।సుతులకొరకు దశరధనర।ప
తియాగము సేయనగుడు బ్రార్థింపశ్రీయః।పతిరా
మచంద్రుడనగా।క్షితిలోపల నవతరించె-సీతా॥3౪
రామప్రభున కనుజన్ములు।సౌమిత్రియు భరతు డ
నగ శత్రుఘ్ను డనగ।ప్రేమయు రంజిల బుట్టిరి।శ్రీ
మంతులు రధిక బలులు-సీతా॥3౫॥సీదయితు గ
నియె కౌస।ల్యాదేవియు కైక భరతు లక్ష్మణ శ
త్రుఘ్నాదుల సుమిత్ర గనియెను।శ్రీదేవి దేవ సు
తుల-సీతా॥3౬ నందనులను జూచి దశ స్యందన
నరపాలకుండు సతులుం దానుం।డెందముల మిగు
ల ప్రేమం।జెందిరి హారిసములటంచు-సీతా॥3౭॥
రాజులు తమ్ములు గొలువగ।వాజి గజస్యందనా

ది వాహను లగుచుఁ । రాజసమున నటింపంచెను
జేజేలు నుతింప విభుఁడు-సీతా ।౩౭॥ రాముఁడు సమ
స్త జగదభి । రాముఁడు రాక్షస చమూ విరాముఁడు
సుగుణో । ద్దాముఁడు రాము నుతింపఁగ ॥ శ్రీమానిని
జిహ్వ నశమె-సీతా ॥౩౮॥ జనకుఁడు యాగమునై
భువి । ఖననము సేయుంగ లాంగలమున ధరిత్రిఁ ।
జననంబైతివి మీము గొల్చిన వారికి శిరులొ
సంగు - సీతా ।౪౦॥ ఈచందము యీయందము
యీచక్కదనంబు సతుల కేదని మిమ్ముఁ । జూచి
నుతియించి మొక్కిరి । శ్రీచేడియ జనములెల్ల-సీ
తా ।౪౧॥ సతియును దాను జనకుఁడు । కతిపయ ది
నములకు గూతు గాంచిత్తి మంచుఁ । నతిప్రేమ జే
సి బొంచిరి । క్షితితనయా వేడ్క మిగుల-సీతా
।౪౨॥ అరవిందాక్షుఁ డాదిగ । సురసంఘము లెల్ల
మిమ్ము జూచియు వేడ్కఁ । పరిపరి విధముల గొ

ల్చిరి।౨౨ త్రిభువనలక్ష్మి వనుచు-సీతా॥౨౩॥ఈరీ
తి జనకునింటను।గా రాముల బెరుగుచుండ కౌశి
కు డంతట।గోరెను నవనము సేయగ॥శ్రీరమణుడు
బ్రోచబొంద-సీతా॥౨౪॥మునియగు విశ్వామిత్రుడు।
దనయాగ వినాశినియగు తాటకి ద్రుంపగ।ఘునుడ
గ శ్రీరాముల గాంచిన కార్యమటంచు దలచె
-సీతా॥౨౫॥తాపసవరు డరిగె నయోధ్యాపురము
న కచట దశరథాధిపు చేతను।దా పూజితుడై
నృపతికి।శ్రీపతి రాముడని పలికె-సీతా॥౨౬॥సీతన
యుని నాకొసగుము।గూతాటకి ద్రుంచు నితడు
యన భూపాలుడు।దాతురుడై మునివరునకు।చేతు
లు జోడించి పలికె-సీతా॥౨౭॥నే వచ్చెద ననతా
పసి।భావంబున కినుక దోప పతియు తనూజుడ।
దీవించి లక్ష్మణుని దగ సేవింపగ బనిచె వేగ-సీతా
॥౨౮॥రామప్రభుడు లక్ష్మణ విశ్వామిత్రులతోడ
గూడి చని తాటకినిన్।భూమిని పడవడి ద్రుంచెను

సేమంబని సుగలు బొగడ-సీతా॥౯॥తనయాగ
ము రక్షించుట|కును మోదము నొంది కౌశి కు
డు యస్త్రింబుల్|ఇనవంశ వరుస కవు డి|చ్చెను
మంత్రి యుతంబు గాగ-సీతా॥౧౦॥ఘోరం శరాళ
లి జేకొని|ధీరుండగు రాఘవుండు తేజ మెలర్పగ|
భూరిబల సంయుతుండై|శ్రీరామణుని భంగి చెల
గ-సీతా॥౧౧॥అచ్చట ద్విజులకు నభయం|బిచ్చి
భయంబెల్ల బాపి ప్రియముగ ప్రొద్దుల్|బుచ్చు
చు రాఘవు లేగిరి|జెచ్చెర హల్యాశ్రమంబు-సీతా
॥౧౨॥పతి శపియింప నహల్యా|సతి రాయిగ ను
న్న రాము చంద్రుడు చరణ|ద్వితయము మోపిన
పూర్వా|కృతి కన్యారత్న మయ్యె-సీతా॥౧౩॥కౌశిక
ముని వరుతోడను|దాశరధులు మిధిల కరిగి తత్ప
ట్టణ హా|ర్మ్యశత పఙ్క్తులు గొని నుతి|జేసిరి జన
కవిభు మహిమ-సీతా॥౧౪॥పురమున కేతెంచిన
రఘు|వరులను మునుగాంచి జనక వల్లభు డంతన్

పరమోత్సాహము నొందుచు।శిరివారల బూజసే
సె-సీతా॥౧౪॥ గాధితనూజుడు జనక।క్ష్మాక్షితుని జూ
చిపరమ సంతోషముగ।బోధించె రామచంద్రుడు।
శ్రీధరుడని వేడ్క మిగుల-సీతా॥౧౫॥ ఈతడు స
మస్త భువనా।తీతుడు విష్ణుండు రామదేవుండం
చుగ।మీతండ్రి తోడ జెప్పెను। చేతోమోద
మున మౌని-సీతా॥౧౬॥ రాముడు నవ తులసీదళ
దాముడు నారాయణుండు తథ్య మటంచుగ।ప్రే
మ నెరిగించె నృపతికి।శ్రీమౌనిని కౌశికుండు-సీ
తా॥౧౭॥ నీసుత జానకి శ్రీరమ।ణీనతి లోకైకజన
ని నిశ్చయ మనుచుగ।భూసురముఖ్యులు।మిము
నుతి జేసె భర్గునితోడ-సీతా॥౧౮॥ ఇరువుర క
ళ్యాణము ఖే।చర భూజనసమితి బాగడ సల్పు
మటంచుగ।వరముని బల్కగ నరపతి।శిరమూచు
చు మౌని గనియె -సీతా॥౨౦॥ ఇతరుల కసాధ్య
మగు పశు।పతి కార్ముక మెక్కుబెట్టి భామిని గో

సువా।డితపనిన రామచంద్రి।క్షితినాథుడు సంత
సించె-సీతా॥౬౧॥పటురయమున తచ్చాపము।భట
శతములు దేగ రామ భద్రుం డంతట।అటు యి
టు దిప్పగ నంతట।చిటచిట మని తునకలయ్యె
సీతా॥౬౨॥దివి మ్రోసె దేవదుందుభు।లవనీశులు
మునులు బొగడ నజ్జనకుడు రా।ఘవు బాహుబల
ము దగజూ।చి విచిత్రిమటంచు దలచె-సీతా॥౬౩॥
రావలయు నింక దశరథ।భూవల్లభు డనిన నతడు
బుత్తేర విదే।హావని పతియెదురుగ జని।సేవించెను
నతని సుతుల-సీతా॥౬౪॥పుత్రులతోడను దశరథ
ధాత్రీశుని సత్కరించి తమ్ముడు దానుక।మిత్రత్వ
మరసె జనకుడు చిత్రవిచిత్రములు గాగ-సీతా
॥౬౫॥నీపుత్రులు నలువుర కును।నాపుత్రిక లింపు
ముఖుల నలువుర నిత్తుక।యీపద్ధతి యనజనకుని
జేపట్టెను దశరథుండు-సీతా॥౬౬॥జనకుడు పురమె
ల్లను చం।దన కస్తురి పరిమెళాది ద్రవ్యంబులతో

నొనగూర్చి నీటజల్లించెను ఘుమఘుమ యనగ
నపుడు-సీతా॥౬౭॥తీరుగల యట్టి పచ్చలతోరణ
ములు గట్టి రెలమి దోరలాది గృహద్వారములకు
సత్వరంబున।చేరువగల చప్పరముల-సీతా॥౬౮॥బం
గారు వలువగట్టి మెరుంగులు గల భూషణము
లు రుచి పొలుపారగ।అంగముల గూర్చి మిమ్ము
న।శృంగారించిరి గదమ్మ-సీతా॥౬౯॥నీకూరిమి సో
దరియగు।రాకన్నియ నూర్మికకును రత్నాభర
ణా।నీకములు గూర్చిశుభములు।చేకొని తగజేసి
రమ్మ-సీతా॥౭౦॥లలనలు మాళవ శుక్తికేశ।కృ లశో
భన యుతుల జేసి రుచిరా భరణాదులు దొడగి
తిలకములు గంజల దిద్దిరి వేడ్కలలర-సీతా
॥౭౧॥హిమకరకుల గురుడగు గౌతమపుత్రుడు
మౌని వరశతానందుడు తత్సుముహూర్త మర
సియే తెం।చెమహా మంటప మునకును-సీతా॥౭౨॥
రామునకును భరతునకును సౌమిత్రికి తమ్ముడై

న శత్రుఘ్నునకుఁ। హేమాంబరంబు లిచ్చి యా
శ్రీమంతుల జేసిరప్పుడు-సీతా।౨౩॥ వరముక్తా
హారంబులు।నిరుపమ మాణిక్యవజ్ర నిర్మిత క
కాభరణా లంకృతులుగ జేసిరి రాఘవులకును
వేడ్క-సీతా।౨౪॥ఇనకుల గురుడు వశిష్టుడు।వి
యంబున దాశరధులు వేడ్క లలర చేకొని ల
గ్న మునకు నేతెం।చెను దశరథుతోడ కూడి-సీ
తా।౨౫॥ఆటల పాటల రవములు।ఘోటక కరి
బృంహితములు గొనకొని మ్రోయుఁ బీకెలు
వారెవ జాండమును।చేటు లొసగ రాక్షసులకు-సీ
తా।౨౬॥దాశరథులు మీ నలువురు।దేశాధీశ్వరు
లు మునులు దివ్యులు జూడఁగ।వాసిగ బాణిగ్రహ
ణము।జేసిరి శాస్త్రోక్తముగను-సీతా।౨౭॥మంగళ
మశు లోకముల కీ।మంగళసూత్రంబులని సమర్పిం
చిరి రామాంగన మీ నలువురకును।శృంగార
ముగాగ పతులు-సీతా।౨౮।విలువగల ముత్తి

యుంబులుతల్ర్రాలుగ బోయునెడల దంపతుల కరాంబులు లొకరికొకరు బెనగుచు।జిలిబిలి బడి తిరి గదమ్మ-సీతా॥౭౯॥దేవతులు సన్నుతింపగ। భూవరులును మానులు ఋషులు బొగడుచు నుండఁ।తావక కళ్యాణము లక్ష్మీవిభవము గాగన య్యె-సీతా॥౮౦॥జనకుడు కన్యావరులకు।ఘనవస్తువు లెల్లనిచ్చి కడు మోదమునఁ।దనర నయోధ్యా పురికని।చెనుజనములు సంతసింప-సీతా।౮౧॥ భేరీ భాంకృతులును హయ।వారణ ఘీంకారములును వైభవ మరలఁ।మీరల యోధ్యాపురమును।చేరువగా బోవునపుడు-సీతా।౮౨॥భీమాస్త్ర వేదిభార్గవ।రాముండెను రేగుదెంచి రజ్జులు బలుకఁ।నీ మగడు గర్వహరణ చెసె।సేయంబని నృపులు బొగడ-సీతా॥౮౩॥పురమునకు నేగితల్లుల।చరణాంబుజములకు మ్రొక్కి చతురతరాముం।డురుతర భోగంబుల నుద్ధి రుద్రైవిమునుగూడి

యుండె-సీతా।౨౮। కతిపయ దినములు చన।రఘు
పతినిఁ యువరాజు సేయ పఙ్క్తిరథుండా।నతి యి
వ్వ నదియు కేకయ।క్షితిపాల తనూజ మాన్పె-సీ
తా॥౨౯॥కైక వరద్వయ మడిగిన।గైకొని దశరథు
డు నడవి కరుగగ రాముం।డాకట భరతుడు
రాజ్యము।చేకొనగా నిశ్చయించె-సీతా।౩౦। జనకు
ని పంపున నడవికి।జనియెను రాముండు నీవు సౌ
మిత్రియు తో।డనురాగ వేగవల్కా।జినములు ధ
రియించె వేడ్క-సీతా।౩౧॥గంగా కూలంబున గు
హు।నింగని చని ముగురుగూడి నిర్మల జల
ముల్।గ్రుంగి దగ చిత్రకూటము। శృంగముపై
నుంటిరెలమి-సీతా।౩౨॥సుతులడవికి జనిరనుచును
మతిచెడి దశరథుడు శోక మగ్నుం డగుచున్।గ
తజీవుడయ్యె నయోధ్య।క్షితి జనములు దుఃఖమొం
ద-సీతా ౩౩॥భరతుడు శత్రుఘ్నుడు దు।ర్భరశోక
నిమగ్నులగుచు పఙ్క్తిరథునకున్।పరలోకక్రియలు

దగ|జేసిరి నిత్యవిధింగడంగి-సీతా॥౧౦॥ఈరాజ్య
పాలనము నే|నేరీతి భరింతు రామునిటు దెచ్చెదనం
చారయ భరతుడు జనియెను|శ్రీరాఘవులున్న యె
డకు-సీతా॥౧౧॥భరతుడు శత్రుఘ్నుడు రఘు|వరు
పాదాంబుజములకును వందనమిడినఁ|కరమర్థికా
గలిశివెస|శిరములు మూర్కొనియె విభుడు-సీతా
॥౧౨॥వినయమున భరతు డగ్రజు|గనుగొని విచ్చే
యుమనిన గైకొనకదయఁ|తనమారుగ పాదుక
లిచ్చెను|చేకొని మరల జనియె-సీతా॥౧౩॥వాసిగల
చిత్రకూటము|బాసి మహాగహనమందు పనుపడి
యుండఁ|భాసిల్ల పర్ణశాలగ|జేసిరి రాఘవులు వే
డ్క-సీతా॥౧౪॥అకటా వికటము లాడుచు|పకపక
నగి రాముమీద బడు శూర్పణఖఁ|ప్రకటించి
లక్ష్మణుడు నా|సిక కర్ణము లంటగోసె-సీతా
॥౧౫॥రాకాసి జని ఖరాసురు|తో కారులు బల్క
నతడు దూషణ త్రిశిరా|నీకములు గూడివచ్చిన

చేకొని నీ విభుడు ద్రుంచె-సీతా॥౯౬॥సోదరి చెప్పి
న మాటల।కా దశకంధరుడు బంప నమ్మారీచుం
డాదరి కనకమృగంబై।చేదొరకె ననంగ వలసె
-సీతా॥౯౭॥ఆమాయ మృగము నిమ్మని।రాముని
కరిగింప నతడు రయమున జని వి।ద్యామాన మె
రిగి ద్రుంచెను।శ్రీమానిని రామవిభుడు-సీతా॥౯౮॥
అంతట దశవదనుడు శ్రీ।కాంతామణి వైనమి
మ్ము కార్యసరణి దా।నంతమునకు గొనిచనియెను
చింతావశ మంద జనులు-సీతా॥౯౯॥రావణుడు
లంకకేగి మ।హావన మిమ్ము నుంచి యనుదినము
ను దా।భావమున సంస్మరింపుచు।సేవారతి గోరు
చుండె-సీతా॥౧౦౦॥కాకుస్థులు మిమ్మరయుచు।
నాకానన మందు బడిన నవ్విహగేంద్రుం।గై కొని
యతనికి రఘుపతి।శ్రీకై వల్యంబు నొసగె-సీతా
॥౧౦౧॥మునివేషి శబరిచేతను।ఘనముగ విందార
గించి ఘనరఘు వీరుల్।జనుచు కబంధుని వెస

ద్రుం।చిన కార్యము దెలిపెనతఁడు-సీతా॥౧౦౨॥ఇన
జుని తో సఖ్యము చెం।పొనరఁగ గావించి వాలి
బొలియించి నరా।సనమున సుగ్రీవుని జే।సెను
రాజుగ రామవిభుఁడు-సీతా।౧౦౩॥వానరనాథుఁడు
రాఘవు।లానతి కపిముఖ్యులెల్ల నఖిల దిశలకుఁ।
పూని మిము వెదుకబోయిరి।సేనాన్వితులగుచు
వేగ-సీతా॥౧౦౪॥హనుమంతుని దక్షిణమున।కని
చిన నత డబ్ధిదాటి కడుమోదమునఁ।ఘనమగు
లంకాపురి గాం।చెను కాంచన రాజధాని -సీతా
॥౧౦౫॥గిరిచర వీరులు లంకా।పుర మంతయు దిరి
గి మిమ్ము బొడగని క్షేమం।కరమగు ముద్రిక
యొసగెను।శిరి మీనస్మృతు కొరకు-సీతా॥౧౦౬॥
రాముని శుభచరితంబులు।మీమహిమయు న
ర్కసుతుని మేళనమును సం।గ్రామమునకు రాక
యు గల।సేమము వాయుజుఁడు దెల్పె-సీతా॥౧౦౭॥
పావని మీచరణంబుల।భావంబున నిల్పి లంక భ

స్మృకృతముగ।గావించి రామచంద్రుని। సేవింపగ మరల జనియె-సీతా॥౧౦౮॥కనుగొంటి జనకజను లం।కనుయున్నది వేగపక్షి కంధరు దునుమం।జ నుమని రాముని కెరిగిం।చెను పావని వాస్తవం బు-సీతా॥౧౦౯॥పావని జెప్పిన కథ విని।భూవరుడు ముదంబు నొందిఁ భూరిబలులు సు।గ్రీవాది గిరిచ ర్యావలి సేవింపగ ననికి నడచె-సీతా॥౧౧౦॥భూరిబ లాఢ్యులు వానర।వీరులు శైలములు దెచ్చి విశ దముగాగ।వారిధి గట్టిరి సేనలు।చేరగ లంకా పురంబు -సీతా॥౧౧౧॥గిరిచర వీరులు లంకా।పురి చుట్టును విడిశి యసుర పుంగవుసేనల్।బరిమా ర్చుచు కేరుచు గూ।ల్చిరి కోటలు గృహములెల్ల సీతా॥౧౧౨॥అతిపాపుడగు దశాస్యుని।సుతభృత్యా మాత్య పౌత్రి సోదర సుహృదా।న్వితముగ దా శరధులు సుని।శిత శరముల ద్రుంచి రెలమి-సీతా ॥౧౧౩॥రాక్షస రాజ్యమొసంగెను।తక్షణము వి

భీషణునకు దయతో రాముం। డక్షయముగాగ
దుష్టుల ।శిక్షింపను శిష్టబో్రవ-సీతా॥౧౧౩॥నీమ
హిమ దెలుపవలసియు।తామనుల గుణంబు లణ
పదలచియు వెసళ్రి। రామాజ్ఞ నగ్ని జొరబడి।సే
మంబున వెడలితీవు-సీతా॥౧౧౪॥సురసిద్ధ సాధ్యకి
న్నర।గరుడోరగ గణముగొల్వ గాబ్రహ్మాదుల్।
బరతెంచి మిమ్ము నుతిజే।సిరి సర్వము నీవటం
చు-సీతా॥౧౧౫॥ శ్రీరామవిభునితో శృంగారం
బుగ దివ్యపుష్ప కారూఢులునై ।మీరునయోధ్యా
పురముకు। చేరితిరి గదమ్మ వేడ్క-సీతా॥౧౧౬॥శ్రీ
కాంత వీవటంచును । భూకాంతుడు హరియటం
చు బుద్ధివశిష్టుం డాకాంక్ష జేసిమిము నభి।షేకించె
ను రాజ్యమునకు-సీతా॥౧౧౭॥సరసిజభవ గౌరీశ్వర
పురుహూతాదులు సమస్త భూషణ హేమాం
బరములు వేడ్క నమర్పిం।చిరి మీ యభిషేక వే
ళ- సీతా ॥౧౧౮॥ హనుమత్సుగ్రీవాంగద।వనచర

ముఖ్యులను దనుజవల్లభుఁడు కనత్కనకాభరణం
బులు నిచ్చి నమస్కారంబు లిడిరి-సీతా॥౧౭౦॥
సౌమిత్రియు భరతుండును చామరములు వీవ
బ్రేమ శత్రుఘ్నుడు దా హేమాత పత్రమానగ
శ్రీమంతులు రై తిరపుడు-సీతా ॥౧౭౧॥ గౌరీసతి
వాక్పతి బృందారక పతి సతియు దేవ తారమ
ణులు కర్పూరపు హారతు లొసగిరి శ్రీరఘురా
మునకు మీకు-సీతా ౧౭౨ మంగళము లోకగురు
నకు మంగళము జగత్రిమైక మాతకు మీకు
మంగళమటంచు పాడిరి శృంగారముగాగ సతు
లు-సీతా ॥౧౭౩॥ పరమస్థానము వెలువడి ధరణికి
నేతెంచి దుష్టదనుజుల నెల్లఁ బరిమార్చి రాజ్య
మేలిన శిరిమీాదంపతుల గొల్తు సీతా ౧౭౪ పర
మునకును యిహమునకుం బరమాత్ములు నైన
మీకు పరమపదము కాపురమనగ నటకు జనితిరి
శిరివెలయ త్రిపాద్విభూతి-సీతా ॥౧౭౫॥ నాజన్మ

సఫలమయ్యెను।యీజన్మమునందు మిమ్ము నెరి గీతి నిక నా।కేజన్మము లేదింక ను।శ్రీజనకజ లోక మాత-సీతా ।౧౨౬॥ భారద్వాజస గోత్రుడ।కూరిమి శ్రీశ్రీనివాస గురుశిష్యుండగ।పేరు శోభనాద్రి దాసుడ।శ్రీరమణీ నీకుసుతుడ-సీతా,౧౨౭॥అందంబుగ కందము లీ।చందంబున వసుక రేందు సౌజ్ఞలతో చెం।పొందగ గూర్చితి మీకృప।జెందితి ధన్యుండనైతి-సీతా।౧౨౮॥

శ్రీ సీతాదేవిశతకము

సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

13406